
జనసేన

JANASENA



# గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ మేనిఫెస్టో

1. గంగవరం పోర్టు కాలుష్య నిర్మూలనకై ప్రత్యేక కార్యాచరణ

2. గంగవరం పోర్టు నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించుట మరియు గంగవరం, దిబ్బపాలెం గ్రామాల మత్స్యకారులకు జీవన భృతి కల్పించుట.

3. గంగవరం గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించుట.

4. గంగవరం జెట్టీ నిర్మాణం చేసి మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరుచుటకు తోడ్పాటు.

5. విశాఖ డైరీ మరియు ఫార్మా కంపెనీల కాలుష్యం మరియు ప్రమాదాల నివారణకై ప్రత్యేక శ్రద్ధ.

6. జలకాలుష్యం, వాయుకాలుష్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయుట

7. పర్యావరణ పరిరక్షణ కొరకు, కాలుష్య నివారణ కోసం, 5 సంవత్సరాలలో 50 లక్షల మొక్కలను గాజువాక, వాటి పరిసర ప్రాంతాలలో విద్యార్థుల చేత నాటిస్తాం. విద్యార్థులకు అందుకు గాను క్యాష్ అవార్డ్స్/ మెరిట్ సర్టిఫికెట్స్ ఏర్పాటు చేస్తాం.

8. దువ్వాడ రైల్వే స్టేషన్ కు ఆధునిక సౌకర్యాలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయించి అన్ని రైళ్ళూ ఆగేటట్లు కృషి చేయుట.

9. పాత గాజువాక, దువ్వాడ మరియు పెదగంట్యాడ ప్రాంతాలలో మల్టీ లెవల్ బస్ స్టేషన్ (Multi – Level Bus Station) నిర్మిస్తాం.

10. స్క్రాప్ వ్యాపారస్తులకు ప్రత్యేక యార్డులు ఏర్పాటు చేయుట.

11. గాజువాక ఈనాం భూములపై హౌస్ కమిటీ సమస్యకు షరతులు లేని శాస్త్రీయ శాశ్వత పరిష్కారానికి కృషి చేయుట.

12. గాజువాక నియోజకవర్గ పరిధిలో క్రొత్తగా 300 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయుట.

13. పారిశ్రామిక నగరమైన గాజువాక నియోజకవర్గంలో ఇ.ఎస్.ఐ సూపర్ స్పెషాలిటీ (ESI Super Speciality Hospital) ఆసుపత్రి నిర్మాణం చేయించి కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించుట.

14. నియోజకవర్గ పరిధిలో విశాలమైన ప్రదేశంలో ప్రకృతి వైద్యశాల మరియు ఆయుర్వేద, హెూమియో వైద్య సేవలు అందించుటకు ప్రత్యేక శ్రద్ధ కనబరుచుట.

15. గాజువాక నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనములను అమలు చేయించి కార్మిక చట్టాలు పగడ్బందీగా అమలు చేయించుట.

16. గాజువాక నియోజకవర్గం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు.

17. గాజువాకలో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కోర్టు, లేబర్ కోర్టు, ట్రిబ్యునల్, ట్రెజరీ ఆఫీసులు ఏర్పాటుకు కృషి.

18. 24/7 రవాణా, వైద్య, రక్షణ వసతుల ఏర్పాటు.

19. అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేసి సౌకర్యాలు మెరుగుపరుచుట.

20. నియోజకవర్గంలోని అగనంపూడి మరియు ముఖ్య ప్రాంతములలో రైతు బజార్లు ఏర్పాటు.

21. అగనంపూడిని కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు కృషి.

22. అగనంపూడి మరియు లంకెలపాలెంలో ట్రక్ టెర్మినల్ ఏర్పాటు చేస్తాం.

23. స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయింపు కొరకు కృషి చేయుట.

24. స్థానికులకు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆయా కార్మాగారాలలో జీవితకాలం ఉపాధికి పూర్తి హామీ.

25. తమిళనాడు, ఒడిస్సా, బీహార్, కర్ణాటక, అస్సాం మరియు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులకు వారి కుటుంబాలకు పూర్తి రక్షణ మరియు వారి సంక్షేమానికి కృషి.

26. లంకెలపాలెం వరకూ మెట్రో రైలు నిర్మాణమునకు కృషి చేయుట.

27. ప్రభుత్వ డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కాలేజీల ఏర్పాటుకు కృషి మరియు ప్రస్తుత ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటినీ పూర్తి సౌకర్యాలతో ఆధునీకరించుట.

28. స్టీల్ ప్లాంట్, బి.హెచ్.ఇ.ఎల్, షిప్ యార్డ్, హెచ్.పి.సి.ఎల్ వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు మరియు రక్షణ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుట.

29. ప్రస్తుత పెన్షన్(సి.పి.ఎస్) విధానాన్ని రద్దు చేయించి ప్రభుత్వ ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన, మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేయుట.
30. చేతివృత్తులు వారికి, తోపుడుబళ్లు, ఫుట్పాత్ వ్యాపారులు మరియు చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కారం.

31. నిర్వాసిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుచుటకు కృషి.

32. కొండవాలు ప్రాంత నివాసితులు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయుట.

33. పెరిగిన ఇంటి పన్నులు తగ్గించి, ప్రతి ఇంటికీ ఉచిత రక్షిత మంచినీరు సరఫరాకు కృషి.

34. విశాలమైనటు వంటి ప్రదేశంలో ఆధునిక సౌకర్యాలతో వృద్ధాశ్రమములు నిర్మాణము మరియు ప్రతి వార్డులో సీనియర్ సిటిజన్స్ కొరకు రిక్రియేషన్ క్లబ్ లు ఏర్పాటు.

35. యువతకు ఆధునిక వ్యాయామశాలలు మరియు క్రీడామైదానములు ఏర్పాటు.

36. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ ఏర్పాటు.

37. శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయుట

38. పార్కింగ్ సమస్య నివారణకు మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు.

39. ఎస్.సి, ఎస్.టి కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని అభివృద్ధి చేయుట కొరకు కృషి.

40. ఎస్.సి, ఎస్.టి, బిసి మరియు అందరి విద్యార్థులకు కలిపి అధునాతన వసతి గృహములు (Common Hostels) ఏర్పాటు.

41. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కొరకు నాణ్యమైన ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు.

42. ముంపు ప్రాంత నివాసితుల సమస్యలకు పరిష్కారం.

43. దివ్యాంగులు కొరకు ప్రత్యేక స్కూల్స్, హాస్టల్స్ మరియు ఉపకరణాలు అందజేయుట.

44. అంగన్వాడీ, ఆశ మరియు మధ్యాహ్న భోజన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించుటకు కృషి.

45. ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులు మరియు లారీ, క్వారీ కార్మిక కుటుంబాల సమస్యలు పరిష్కారం మరియు వారికి కార్యాలయములు ఏర్పాటుకు కృషి.

46. ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించుట కొరకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు.

47. స్థానిక పరిశ్రమలలో(పోర్టు, ఫార్మా, మెడ్ టెక్ జోన్, టాటా క్యాన్సర్ ఆసుపత్రి) స్థానికులకు ఉద్యోగ మరియు ఉపాధి అవకాశములకు కృషి.

48. రామచంద్ర నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు.

49. పశువైద్యశాల ఏర్పాటు.

50. పాడిపంటలు, హోల్ సేల్ వ్యాపారుల సరుకు నిల్వ కొరకు గిడ్డంగులు, శీతల గిడ్డంగులు ఏర్పాటుకు కృషి.

51. ఎ.పి.ఐ.ఐ.సి (APIIC) కి భూములు ఇచ్చిన వడ్లపూడి, తుగ్లామ్, గ్రామాల నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయించుట.

52 రెడ్డి తుగ్లామ్, కాపు తుగ్లామ్ ప్రజల చిరకాల కోరిక అయిన రెండు గ్రామాల ప్రధాన రహదారి బి.హెచ్.ఇ.ఎల్ (BHEL) గేటు తెరిపించుట.

53. విదేశాలలో ఉపాధి కొరకు వెళ్తున్న యువతకు సహాయం కొరకు ఒక ప్రభుత్వ గైడెన్స్ సెల్ ఏర్పాటు చేయుట.

54. ఆటో యజమానులు మరియు డ్రైవర్ల సమస్యలు పరిష్కారం(Parking & Police Harassament)

55. హోటళ్లు, షాపింగ్ మాల్స్, హోల్ సేల్, రిటైల్ మరియు వివిధ వ్యాపార సంస్థల యందు పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కృషి చేయుట.

56. మహా విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలు తక్షణమే నిర్వహించుట.

57. షాదీ ఖానా : ముస్లిం కుటుంబాల వివాహాలకు, ముఖ్యమైన పండుగలు నిర్వహించుకొనుటకు గాజువాకలో 2000 మంది సామర్థ్యం (Capacity) కలిగిన షాదీ ఖానా నిర్మిస్తాం.

58. పెదగంట్యాడ - యారాడ రహదారిని విస్తరింపజేస్తాం

59. కూరగాయలు, పండ్లు, చేపల వినియోగానికి, ప్రజల సౌకర్యం కొరకు 100 ఎకరాల భూమిలో అతి నూతన గాజువాక మార్కెట్ ను ఏర్పాటు చేస్తాం.

60. పని కోసం వచ్చిన కార్మికులకు రాత్రి బస కేంద్రాలు (Night Shelters) మరియు తక్కువ ధరకు భోజన వసతులు ఏర్పాటు చేస్తాం.

61. సరైన సర్వే చేయించి, అవసరమైన అన్ని చోట్ల అండర్ పాసెస్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ నిర్మిస్తాం.

62. ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ యజమానులు, లారీ, క్వారీ కార్మిక కుటుంబాల సమస్యల పరిష్కారం కొరకు స్పెషల్ వెల్ఫేర్ ఆఫీసెస్ ఏర్పాటు చేసి, ప్రత్యేక శ్రద్ధను వహిస్తాం. డ్రైవర్ షెల్టర్ హోమ్స్ నిర్మిస్తాం

63.గాజువాకను ఒక మోడరన్ మినీ మెట్రో సిటీ (Modern Mini Metro City) గా రూపుదిద్దుతాం.

64. మాజీ సైనికుల సంక్షేమం కొరకు అతి తక్కువ ధరలో (Nominal Value) ఇళ్ల స్థలాలు